నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16


**2018 ఎన్నికలకు ముందు** హుస్నాబాద్‌లో ఆశీర్వాద సభ నిర్వహించి ఏకంగా 88 సీట్లు గెలుపొందామని, ఈ ఎన్నికల్లోనూ ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అధిక సీట్లు గెలిచి రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధిస్తామని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2014లో హుస్నాబాద్‌కు ఎన్నికల సభకు వస్తూ హెలికాప్టర్ నుంచి చూస్తే రాళ్లు, రప్పలు, ఎండిన పొలాలు, బీడువారిన భూములు మాత్రమే కనిపించాయని, తొమ్మిదిన్నరేండ్ల తరువాత ఇప్పుడు చూస్తే కనుచూపు మేర పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులు, కుంటలను చూస్తుంటే సంతోషం అనిపించిందన్నారు. గౌరవెల్లి లాంటి ఎన్నో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేసినా వెనుకడుగేయలేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, పనులను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారన్నారు. అన్నింటినీ పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ సభా వేదికగా హామీ ఇచ్చారు. తలలో నాలుకలా ఉండే సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు.

*– సిద్దిపేట ప్రతినిధి(నమస్తే తెలంగాణ)/హుస్నాబాద్, అక్టోబర్ 15*



## మూడోసారి జైత్రయాత్ర షురూ..

10



హుస్నాబాద్ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్

# హుస్నాబాద్ గెలుపు గడ్డ

### తప్పక హ్యాట్రిక్ విజయం సాధిస్తాం

- వొడితెల సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో మూడోసారి గెలిపించండి
- నియోజకవర్గంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తా
- సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- 'గౌరవెల్లి' కాలువల నిర్మాణానికి రూ.250 కోట్లు ఇచ్చాం..
- ఐదారు నెలల్లో గౌరవెల్లిని ప్రారంభిస్తాం..
- కాలువల నిర్మాణ పనులు పూర్తి చేసుకుందాం
- కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం..
- శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తాం
- 2014లో బీడుభూములు కనిపిస్తే... ఇప్పుడు పచ్చని పంటపొలాలు కనిపిస్తున్నాయి
- హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



ఆదివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి బీఫాంలు అందుకుంటున్న దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి

2

# గులాబీల జెండలే రామక్క..

- ప్రజా ఆశీర్వాద సభలో మార్మోగిన పాట
- నృత్యాలతో ఆకట్టుకున్న గిరిజన మహిళలు
- గొల్లకుర్మల డిల్లెం బల్లెం, కళాకారులు సందడి
- మిన్నంటిన జైకేసీఆర్ నినాదాలు
- గులాబీమయంగా మారిన హుస్నాబాద్

10



## సభ సక్సెస్

గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం

- లక్ష మంది వరకు తరలివచ్చిన జనం
- కిక్కిరిసిన సభా ప్రాంగణం
- రోడ్ల వెంట కిలోమీటర్ల మేర వాహనాల్లో జనం రద్దీ

10

**హుస్నాబాద్ జనసంద్రమైంది.** ఎటుచూసినా గులాబీ జాతరను తలపించింది. ఆదివారం పట్టణంలో నిర్వహించిన 'ప్రజా ఆశ్వీరాద సభ'కు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. వివిధ కులవృత్తులవారి వేషధారణలు, గిరిజనులు, గొల్లకుర్మల డిల్లెం బల్లెం కళాకారులు.. ఇలా సబ్బండ వర్గాల ప్రజలు సమూహంగా తరలి వచ్చి సందడి చేశారు. ప్రజాఆశీర్వాద సభ సాయంత్రం 4 గంటలకు ఉండగా మధ్యాహ్నాం 2 నుంచే జనం భారీగా రావడంతో నిర్దేశించిన సమయానికే సభా ప్రాంగణం నిండిపోయింది. పట్టణంలోని రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. సభా ప్రాంగణానికి ఎదురుగా ఉన్న తాటి చెట్లు ఎక్కి గీత కార్మికులు బీఆర్ఎస్‌కు తమ సంఘీభావాన్ని తెలిపారు. 'గులాబీ జెండలే రామక్క.... గుర్తుల గుర్తుంచుకో రామక్క' అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారం పాట సభలో మార్మోగింది. ప్రజలు ఆ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. గిరిజన మహిళలు తమ వేషధారణలో ఆ పాటకు నృత్యాలు చేసి అందరిలో సంతోషాన్ని నింపారు.

*– సిద్దిపేట ప్రతినిధి (నమస్తే తెలంగాణ) /హుస్నాబాద్, అక్టోబర్ 15*



జనసంద్రమైన సభా ప్రాంగణం